@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం 11, ఏప్రిల్ 2024 | పేజీలు: 04

## జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..

### లోక్‌సభ ఎన్నికలు ముగియగానే లోకల్ వార్..

- పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు
- పనితీరు ఆధారంగానే పదవులు వస్తాయి..
- భువనగిరి సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్ 10:**

రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలన్నింటికీ జూన్‌లోనే ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఈ మేరకు స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భువనగిరి లోక్‌సభ సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం.

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పాలకవర్గాల పదవీ కాలం జనవరి నెలాఖరులోనే పూర్తికాగా.. మిగతా 2లో..



## వేసవి ముగిసేవరకు తాగునీటికి ఇబ్బందులు రావొద్దు..



ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పాఠశాలల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలి

రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిపై కలెక్టర్లతో సీఎస్ సమీక్ష..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**

రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడదెబ్బ నివారణ చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు జిల్లా కలెక్టర్లను ఆమె అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు నిఘా కొనసాగించాలని, ప్రతిరోజూ మిగతా 2లో..



## 100 రోజుల్లో 200మంది ఆత్మహత్య

- రైతుల సమస్యలపై ఇదేనా కాంగ్రెస్ తీరు
- కేసీఆర్ పరామర్శిస్తే ఎద్దేవా చేస్తారా
- ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విమర్శలా
- మెదక్ ఎంపి స్థానం ఎప్పటికే బీఆర్ఎస్‌దే..
- ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు

**నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి-ఏప్రిల్10:**

వందరోజుల పాలనలో రెండువందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని.. ఇదేనా రైతుల సంక్షేమం కోరే పాలన అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు చేశారు. రైతుల వద్దకు కేసీఆర్ పోయి పరామర్శిస్తే తట్టుకోలేక.. రేవంత్ రెడ్డి నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి భాష జుగుప్సా కరంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఈ విధంగా మాట్లాడడం సరికాదన్నారు. బుధవారం, పఠాన్ చెరు మండలం, రుద్రారం లోని, సిద్ధి గణపతి దేవాలయ, ఆవరణలో బీఆర్ఎస్ మెదక్ లోక్ సభ ఎన్నికల ప్రచార రథాలను మిగతా 2లో..




## రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం

- కాంగ్రెస్‌ను పడగొట్టాల్సిన ఖర్మ మాకేంటి?
- ఫోన్ ట్యాపింగ్ కాదు.. మంచినీళ్లపై దృష్టి పెట్టండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..




**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**

రాముడు మాకు కూడా దేవుడే. రాముడికి మొక్కుదాం.. ఓటుతో ఎన్నికల్లో బీజేపీనీ తొక్కుదాం అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఘట్‌కేసర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు అన్నారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ.. మంచినీళ్ల మీద పెట్టమని హితవు పలికారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని రద్దు చేశారని విమర్శించారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా మిగతా 2లో..

## లెక్కలు చెప్పాల్సిందే..

- హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలు, ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే..
- రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఏప్రిల్10:**

రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలను సైతం వెల్లడించాలని సూచించింది. దీనికి సంబంధించి ప్రచురణకర్తల పేర్లను మిగతా 2లో..






## కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థిగా గైని నందిత

- లాస్య సోదరికే టిక్కెట్ ఖరారు చేసిన కేసీఆర్

2

## దరఖాస్తు గడువు పొడిగింపు..

- టెట్ దరఖాస్తుకు 20వరకు ఛాన్స్..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**

టీఎస్ టెట్-2024కు దరఖాస్తు చేయలేక పోయిన వారికి తెలంగాణ విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. టెట్ అప్లికేషన్ దరఖాస్తు మిగతా 2లో..







## నేడు ఈద్ ఉల్ ఫితర్

- రంజాన్ పండుగకు ఈద్గాలు, మసీదులు ముస్తాబు
- ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి
- ముస్లిం సోదరులకు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్ 10:**

నేడు రంజాన్ పండుగను పురస్కరించుకుని వికారాబాద్, మేడ్చల్ జిల్లాలోని ఈద్గాలు ముస్తాబయ్యాయి. పండగ నేపథ్యంలో ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మసీదులు, ఈద్గాలను శుభ్రం చేయించి రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా మిగతా 2లో..



# కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా నందిత

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించింది. తమ పార్టీ నుంచి దివంగత సాయన్న మరో కూతురు నందితను ప్రకటించింది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. శ్రీ గణెళిష్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. శ్రీ గణెళిశ్ ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. విపక్ష బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి పేరును బుధవారం నాడు ఖరారు చేసింది. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి గైని నివేదితకు పార్టీ టికెట్ ఇచ్చింది. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం నాడు అధికారికంగా వెల్లడించారు. నివేదిత అభ్యర్థిత్వానికి సంబంధించి స్థానిక నేతలు, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆమె మృతితో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్ సభ ఎన్నికలతోపాటు మే 13వ తేదీన కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగనుంది. గత ఏడాది కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అతని పెద్ద కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో సెంటిమెంట్ వర్కవుట్ అయ్యింది. లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఉప ఎన్నిక అనివార్యం కావడంతో మరోసారి సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేసింది.

# దరఖాస్తు గడువు పొడిగింపు..

(మొదటి పేజీ తరువాయి..)
సమర్పణ గడువును ఏప్రిల్ 20వరకు పొడగిస్తున్నట్టు ప్రకటించింది. ఏప్రిల్ 11నుంచి 20వరకు అభ్యర్థులకు ఎడిట్ అప్షన్ ఇస్తున్నట్టుగా పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సర్క్యూలర్ జారీ చేశారు. మార్చి 22న ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 10 అప్లికేషన్లకు గడువు ముగియాల్సి ఉంది. మార్చి 27న మొదలైన అప్లికేషన్లు బుధవారంతో ముగియాల్సి ఉంది. చివరి రోజున అప్లికేషన్లు కూడా ఎక్కువగా రావొచ్చని అంచనాలు వేశారు. అభ్యర్థి తాకిడి ఎక్కువగా ఉండొచ్చని భావించారు. అయితే గడువు పొడగిస్తున్నట్టు తెలంగాణ విద్యాశాఖ ప్రకటించడంతో ఇప్పటికే ఆలస్యమైన అభ్యర్థులు ఊపిరిపీల్చుకున్నారు. అభ్యర్థులు తెలంగాణ గవర్నమెంట్ ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా షెడ్యూల్ ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫలితాలు జూన్ 12న వెలువడనున్నాయి.

# నేడు ఈద్ ఉల్ ఫితర్

(మొదటి పేజీ తరువాయి..)
అలంకరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రార్థనా మందిరాల వద్ద నిర్వాహకులు షామియానాలు ఏర్పాటు చేశారు.మేడ్చల్ పట్టణం, అత్వేల్లిలోని ఈద్గాలను శుభ్రం చేయించారు. ముకుంద్ థియేటర్ వద్ద ఈద్గాను మసీదుకు నిర్వాహకులు రంగులు వేయించి మున్సిపల్ సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయించారు. మేడ్చల్ పట్టణంలో ముస్లింలు అత్యధికంగా ఉన్నదున అందరు ఒకే సమయంలో ఒకే చోట ప్రార్థనలు చేసే వీలు లేక పోవటంతో ప్రార్థనలు నిర్వహించే సమయాన్ని మార్చారు. రంజాన్ పండుగ సందర్భంగా అవసరపడే వస్తువులు ఇతర వంట సామగ్రి కొనుగోలుకు ముస్లింలు పెద్ద ఎత్తున మేడ్చల్ మార్కెట్‌కు రావటంతో దుకాణాలు కిటకిటలాడాయి. మసీదులు, ఇద్గాల వద్ద మేడ్చల్ పోలీసులు ప్రత్యేకంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. తాండూరు, వికారా బాద్, పరిగిలో, కొడంగల్‌లలో ఈద్గాలు, మసీదులు విద్యుత్ లైట్లతో అలంకరించారు.

# భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం

## – నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**
భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంక గాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.

# నర్సింహులపేట ఎస్ఐ సతీష్‌పై కేసు

## – విలేకరిపై దాడి కేసులో మానవహక్కుల కమిషన్ చర్యలు

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-ఏప్రిల్10:**
తెలంగాణ ఎస్‌హెచ్‌ఆర్‌సిలో నర్సింహులపేట ఎస్ఐ సతీష్ పై కేసు నమోదు అయ్యింది. అకారణంగా ఒక పత్రిక విలేఖరి, అతని సోదరుడిపై దాడి చేసి చేతులు విరగ్గొట్టిన నర్సింహులపేట ఎస్.ఐ గండ్రాతి సతీష్ పై మానవ హక్కుల కమిషన్ ఎట్టకేలకు కేసు నమోదు చేసింది. నర్సింహులపేట మండలం నర్సింహపురం గ్రామానికి చెందిన మేకరబోయిన నాగేశ్వర్ అయన తమ్ముడు బ్రమ్మేష్ గత నెల 27 నా ఇచ్చిన ఫిర్యాదుపై ఈ మేరకు కేసు నమోదైంది. అలాగే జర్నలిస్ట్ నాగేశ్వర్ చేతులు విరగొట్టినందున మరో కేసును మోదు చేసినట్లు పేర్కొంది. గత నెల 15 తేది రాత్రి ఎస్. ఐ దాడి చేసి గాయపరిచి వారి మీదే అక్రమ కేసు పెట్టడని బాధితులు మేకరబోయిన నాగేశ్వర్, మేకరబోయిన బ్రమ్మేశ్ లు హక్కుల సంఘంనకు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విషయాలు పరిశీంచి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్ఐ గండ్రాతి సతీష్ పై కేసు మానవ హక్కుల ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు తమకు సమాచారం వచ్చినట్లు బాధితులు తెలిపారు. రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీకి ఈ మేరకు సమాచారం ఇచ్చారు. నర్సింహులపేట ఎస్. ఐ గండ్రాతి సతీష్ ఒక జర్నలిస్ట్, అతని సోదరుడిపై ఇద్దరిపై దాడి చేసి సుమారు 25 రోజులు అయిన ఎలాంటి చర్యలు పోలీస్ శాఖ చేపట్టకపోవడపై తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వై. గిరి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే నిందితుడు అయిన ఎస్. ఐ పై పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరుపాలని, బాధితులకు 10 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి, పెట్టిన ఆక్రమ కేసును విరామించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మానవ హక్కుల కాలరాసిన ఎస్ఐపై చర్యలు చేపట్టాలని ఇప్పటికే పోలీసులను కోరామని తెలిపారు.

# జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)
ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు జూలైలో గడువు ముగియనుంది. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది. జూలై తొలివారం నాటికి కొత్తగా మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాలు కొలువుదీరాల్సి ఉంది. దీంతో జూన్ రెండో వారం నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి, ఒకే దఫాలో పూర్తిచేయాలని సీఎం రేవంత్ యోచిస్తున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికలను త్వరగా పూర్తిచేయడం ద్వారా గ్రామ స్థాయిలోనూ రాజకీయంగా పట్టు సాధించడానికి, అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ఇబ్బందులు ఉండవని కాంగ్రెస్ నేతలతో సీఎం పేర్కొన్నట్టు సమాచారం. మధ్యమధ్యలో ఎన్నికలు వస్తూ ఉంటే ఇబ్బందులు వస్తుంటాయని చెప్పినట్టు తెలిసింది. రేవంత్ ఇచ్చిన సంకేతాల ప్రకారం.. జూన్ చివరి వారంలో లేదా జూలై తొలివారంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీపరంగా చూపిన పనితీరు ప్రాతిపదికనే.. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ అభ్యర్థిత్వాలతోపాటు ఇందిరమ్మ కమిటీల్లో సభ్యుల నియామకం చేపడతామని పార్టీ నేతలతో సీఎం రేవంత్ పేర్కొన్నట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని.. ఇప్పటికే నామినేటెడ్ పదవుల నియామకాలు జరుగుతున్నాయని చెప్పినట్టు సమాచారం. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో పనితీరు ఆధారంగా స్థానిక నేతలకు ఎన్నికల్లో పోటీ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో మాట్లాడుతూ.. వలంటీర్ల వ్యవస్థను తెలంగాణలోనూ ఏర్పాటు చేయాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తాజాగా భువనగిరి సమీక్ష సందర్భంగా ఈ కోణంలో చర్చ జరిగినట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామని.. ఈ కమిటీల నుంచి చురుగ్గా ఉన్న ఒక కార్యకర్తను వలంటీర్‌గా ఎంపిక చేస్తామని సీఎం రేవంత్ చెప్పినట్టు సమాచారం. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు క్రియాశీల పాత్ర పోషించే అవకాశం ఉంటుందని పేర్కొన్నట్టు తెలిసింది. వలంటీర్ల ద్వారా పథకాలను పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయవచ్చునే ఆలోచనతో సీఎం ఈ వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం.

# వేసవి ముగిసేవరకూ తాగునీటికి ఇబ్బందులు రావొద్దు..

(మొదటి పేజీ తరువాయి..)
పరిస్థితిని పర్యవేక్షించాలని ఆమె కలెక్టర్లను కోరారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుండి అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై ఆమె ప్రస్తావిస్తూ. నిధులు కూడా విడుదలయ్యాయని, పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా రావడంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్కోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరీ సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఆరోగ్య సదుపాయాలను పెంచడంతోపాటు వేడిగాలుల ఎక్కవ గా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ÷ఖడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ పీఆర్ అండ్ ఆర్డీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, సీడీఎంఏ దివ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లెక్కలు చెప్పాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి..)
ప్రకటించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికిషేన్ చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.

# 100 రోజుల్లో 200మంది ఆత్మహత్య



(మొదటి పేజీ తరువాయి..)
హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మార్పు కావాలని అధికారంలోకి వచ్చి ప్రజలను మాయచేస్తోందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి లోకల్ కాదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన తెల్లాపూర్‌లోనే ఉంటున్నారని, అభ్యర్థి గుణగణాలు చూసి ప్రజలు ఓటేయాలని సూచించారు. పార్లమెంట్‌లో మన సమస్యలపై గళం విప్పే వాళ్లు కావాలా?.. గులాం గిరి చేసే వారు కావాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని హరీష్ రావు అన్నారు. 2004 నుంచి ఇప్పటి వరకు గులాబీ జెండా మెదక్ పార్లమెంట్‌లో ఎగురుతోందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటులో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంత ఎత్తుకు లేసిందో.. అంతగా తుస్సుమనిపించిందన్నారు. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పినా.. ఇప్పటికీ ఎలాంటి హామీలు నెరవేరలేదని హరీష్ రావు విమర్శించారు. ఇప్పటికే పేద మహిళలకు ఫించన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి 42 లక్షల మందికి బాకీపడ్డారన్నారు. నిరుద్యోగ భృతి, పేద మహిళలకు ఫించన్లు ఇచ్చిన తరువాతే కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు, రైతులకు రుణమాఫీలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు.పటాన్ చెరులోని రుద్రారం గ్రామ పరిధిలో గణెళిష్ గడ్డకు మనకు అచ్చొచ్చిన స్థలమని ఎంపి గెలుపు పక్కా అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మెదక్ పార్లమెంటులో 2004 నుండి 2024 వరకు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పాల పొంగు లెక్క అయ్యిందని, హామీలు ఇచ్చి కాంగ్రెస్ మొత్తం మరిచి పోయిందని, హామీలు అమలు చేయక ముఖం చాటేసిందని, ప్రభుత్వం వచ్చి 125 రోజులు అయినా రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పదివేల రూపాయలు మా అక్కా చెల్లలకు చెల్లించాకే కాంగ్రెస్ ఓటు హక్కు అడగాలని, పింఛన్లు ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారని, నిరుద్యోగ భృతి మీద రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని దుయ్యబట్టారు. రైతులకు హామీలు ఇచ్చి మోసం చేశారని, అభయహస్తం అక్కరకు రాని హస్తం అయ్యిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కిట్టు బంద్ అయ్యిందని, తిట్లు వచ్చాయని, వరికి 500 బోనస్ ఇవ్వలేదు అని అడిగారు. 15 వేల బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని, భాష, సంస్కారం ఉండాలి కదా అని, వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, ఫేక్ వార్తలతో ఎన్నో రోజులు ఉండరని, మీలాంటి వారికి గుణపాఠం తప్పదని హరీష్ రావు హెచ్చరించారు. మొన్నటి ఎన్నికల్లో 38 వేల ఓట్ల మెజార్టీతో మహిపాల్ రెడ్డిని గెలిపించారని, పటాన్ చెరులో ఉంటారని, రేపు ఎంపిగా వెంకట్రామిరెడ్డి ఉమ్మడి మెదక్ కు సేవలు అందిస్తారని చెప్పారు. గల్లీ గల్లి తెలిసిన వ్యక్తి వెంకటామ్రిరెడ్డి అని, పార్లమెంట్ లో తెలంగాణ గళం విప్పుతాడని, ఎంతో మందికి సాయం చేశారని, వంద కోట్లతో విద్యా నిధి ఏర్పాటు చేశారని, బిజెపి నేత రఘునందన్ మంచిగా పని చేస్తే దుబ్బాకలో ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు. ఎన్నో హామీలిచ్చి అమలు చేయలేదని, అందుకే రఘునందన్ ను 54 వేల ఓట్లతో ఓడించారని ఎద్దేవా చేశారు. వెంకట్రామి రెడ్డి అధికారికంగా అద్భుతమైన సేవలు అందించారని, పని చేసే కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని హరీష్‌రావు ప్రశంసించారు. టాన్ చెరు అభివృద్ధికి గళం విప్పుతారని, గళం ఎత్తేవారు కావాలా? గులాం గిరీ చేసే వారు కావాలా? అని అడిగారు. భవిష్యత్తులో అధికారం లోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



# రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం

(మొదటి పేజీ తరువాయి..)
తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్?లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు అని విమర్శించారు.ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి తాను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు చేయలేదన్నారు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండరు.. హుజురాబాద్ వెళ్ళిపోతారని విమర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అంటూ నినాదాలు చేశారు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్, ప్రధాని మోదీ ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

# తనికెళ్ల భరణి 'నిర్ణయం'..

## త్వరలో సందేశాత్మక చిత్రం..!

- తనికెళ్ల భరణి నటించిన 'నిర్ణయం'.. సినిమా కథేంటో తెలుసా?
- నాగార్జున సినిమాను గుర్తుచేస్తున్న తనికెళ్ల భరణి కొత్త సినిమా... ఇంట్రెస్టింగ్ గా డిటేయిల్స్!
- తనికెళ్ల భరణి కొత్త సినిమా 'నిర్ణయం'..
- ఇంట్రెస్టింగ్‌గా డిటేయిల్స్!

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్ 10:**
టాలీవుడ్ లో రూపుదిద్దుకున్న సందేశాత్మక చిత్రం 'నిర్ణయం' త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీనియర్ నటులు తనికెళ్ల భరణి, 'బాహుబలి' హరిశ్చంద్ర రాయల, రఘునాథ రెడ్డి, జనార్ధన్ రావు (జెన్నీ) కీలక పాత్రల్లో నటించారు. జెన్నీ మరియు పీవీ కృష్ణ ప్రసాద్ కలిసి డైరెక్ట్ చేశారు. సంజయ్ కుమార్, అంజలి హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్నారు. యూత్ ఫుల్ కంటెంట్ తో పాటు.. యువతకు, తల్లిదండ్రులకు సందేశాన్నిచ్చే చిత్రమిది. తాజాగా ఫిల్మ్ ఛాంబర్ లోని థియేటర్ లో ప్రివ్యూను కూడా పూర్తి చేసుకుంది. పలువురు సినీ ప్రముఖులు విచ్చేసి సినిమా యూనిట్ ను అభినందించారు. ఇక ఇదే టైటిల్ 'నిర్ణయం'తో గతంలో అక్కినేని నాగార్జున యాక్షన్ ఫిల్మ్ వచ్చింది. మరీ ఇప్పుడు అదే టైటిల్ తో వస్తున్న ఈ లేటెస్ట్ ఫిల్మ్ ఎలా అలరిస్తుందో చూడాలి. సుద్దాల అశోక్ తేజ, కుల శేఖర్ పాటలకు చక్కటి సాహిత్యం అందించారు. టీ సురేంద్ర రెడ్డి డీవోపీగా, శర్వాని శివకుమార్ ఎడిటర్ గా వర్క్ చేశారు. కృష్ణ సాయి సంగీతం అందించారు. అనంత్, విశ్వమోన్ ముఖ్య పాత్రలు పోషించారు. త్వరలోనే యూనిట్ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనుంది.



# మోదీతోనే దేశం సుభిక్షం

- ఆశీర్వదించి ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్
- మామునూర్ ఎయిర్ పోర్టును అభివృద్ధి చేస్తాం..
- పాలకుర్తిని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతాం
- వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్



**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 10:**

పట్టణ కేంద్రంలోని కంఠయపాలెం రోడ్డులో గల స్థానిక శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసల శ్రీమాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం తొర్రూర్ అర్బన్, రూరల్,రాయపర్తి మండలాల బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు,మార్తినేని ధర్మారావు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మానుకోట జిల్లా అధ్యక్షులు వైవి రావులు మాట్లాడుతూ ఈ సమావేశం బూత్ అధ్యక్షులు బూత్ కార్యకర్తల సమావేశం మాత్రమే నని, ఓటర్లను ఏ విధంగా ఇంప్రెస్ చేయాలి, ఓటర్లను మన వైపు ఎలా తిప్పుకోవాలి అనే అంశానికి ప్రాధాన్యత నిచ్చి అయోధ్య రామ మందిరం నిర్మాణం, 80 కోట్ల మందికి 6 కేజీల బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమేననే అంశాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. 120 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో పేదవారు పేదవారు గానే మిగిలిపోతున్నారని విభజించి పాలించు అనేది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒక్క సీటు కూడా గెలవలేని పరిస్థితిలో ఉంటే తెలంగాణ ప్రజలు నాలుగు బీజేపీ సీట్లను గెలిపించిన ప్రజలు తెలంగాణ ప్రజలు తెలివైనవారు అన్నారు. అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండిన ఓటర్ నుండి 85 సంవత్సరాల వృద్ధుల వరకు బిజెపిని గెలిపించాలని మూడవసారి నరేంద్ర మోడీని ప్రధానిగా చూడాలని కోరుకుంటున్నారని మేము ఎక్కడికి వెళ్లినా, ఏ సభ నిర్వహించిన ప్రజల నుండి వస్తున్న అంతులేని ఆదరాభిమానమేనని అన్నారు.

ఈ సమాజ క్షేమాన్ని, ప్రజల సంక్షేమాన్ని ఆలోచించే మహనీయుడు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. బిజెపి పాలనలో 52,వేల కోట్లమంది జీరో అకౌంట్ ఖాతాలను ఓపెన్ చేశారని, 22 వేల కోట్ల మంది సభ్యులు గల ఏకైక పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు స్థానిక ఎన్నికలు గానే ప్రజల్లోకి తీసుకెళ్లి కుట్ర చేయాలని చూస్తున్నాయని అన్నారు. ఈ ఎన్నికలు దేశం కోసం, దేశ సంక్షేమం కోసం జరిగే ఎన్నికలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ అమలు కాక. సాగునీరు త్రాగునీరు అందక ప్రజలు ఎలా ఇబ్బందులు పడుతున్నారో మనకు తెలుసన్నారు. గత పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. గతంలో ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహించిన వారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత అభివృద్ధికి మోడీ కృషి చేశారని ఈసారి కూడా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపిస్తే ప్రధాని మోడీ ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధి, మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఎనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా నాయకుల కార్యకర్తలను సమన్వయం చేసుకొని వర్ధన్నపేట నియోజకవర్గంలో అరంగేట్రం చేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన ఆరూరి రమేష్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. దేశంలో 75 శాతం మంది ప్రజలు ప్రధాని మోడీ కావాలని కోరుకుంటున్నారని అన్నారు. రాముని అక్షింతల కొరకు 150 రూపాయలు బుక్ చేసుకోవాలని కోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. అక్షింతలు అమ్ముకునే దుస్థితికి కాంగ్రెస్ పార్టీ మారడం సిగ్గుచేటు అన్నారు. నామినేషన్ స్వీకరణ 19వ తేదీ నుండి ప్రారంభమవుతుందని ఇంకా నెల రోజులు సమయం ఉందని బూతు లెవెల్ స్థాయిలో గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి బిజెపి నాయకులు పుట్టి నింటి నుండి మెట్టినింటికి వెళ్లిన కూడా పుట్టి నింటి పేరు నే మోస్తు మహమ్మద్ కావ్య నజిరుద్దీన్, ఈషారుద్దీన్ కావాలా ఆరూరి రమేష్ కావాలా అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ యజ్ఞాన్ని మహా యజ్ఞంగా ప్రజల మధ్యకు దావణం లా వ్యాపింప జేయాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ సమక్షంలో తొర్రూరు పట్టణానికి చెందిన వ్యాపార ప్రముఖులు చలువాది సత్యనారాయణ, ఏం సింగులతో పాటు, రాయపర్తి మండల ఎంపీపీ తో పాటు మరి కొంతమంది బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ గౌడ్, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి, ధర్మారపు వెంకన్న, కొలుపుల శంకర్, పల్లె కుమార్ సాయిని ఝాన్సీ, రచ్చ కుమార్, నరేందర్, కస్తూరి పులేందర్, అలిసేరి రవిబాబు, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, మంగళంపల్లి యాకయ్య, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, విజయకుమార్, రాజ్ కుమార్, జగదీష్, శ్రీనాథ్, శ్రీనివాస్, నాగేష్, సంతోష్, శివరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బీజేపీకి అడుగడుగునా బ్రహ్మరథం

- యువ నాయకునివైపు అందరి చూపు..
- తండ్రి అడుగుజాడల్లో ముందుకు వెళుతున్న పార్లమెంట్ అభ్యర్థి భరత్
- మాడుగుల మండలంలో విస్తృత ప్రచారం









**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 10:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండలం చంద్రాయనపల్లిలో బిజెపి పార్టీ పార్లమెంటు అభ్యర్థి యువ నాయకుడు భరత్ ప్రసాద్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. గ్రామ గ్రామాన యువ నాయకుడు అయిన భరత ప్రసాద్కు ప్రజలు బ్రహ్మరథం పలుకుతూ స్వాగతిస్తున్నారు. పార్లమెంట్ ఎంపీ పోతుగంటి రాములు తండ్రి అడుగుజాడల్లో యువ నాయకుడు పోతుగంటి భరత్ ప్రసాద్ కు ప్రజలు అడుగడుగున నీరాజనం పలుకుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేపట్టిన పనులను చూసి అలసిపోయిన ప్రజలు కొత్త పార్టీ వైపు మొగ్గుచూపుతూ భారతీయ జనతా పార్టీకి మా ఓటు అంటూ భరత ప్రసాద్ అభ్యర్థి అడుగుజాడల్లో ప్రజలంతా నడుస్తున్నారు. కేంద్రంలో పార్లమెంటులో బిజెపి పార్టీ ఉంటే అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ వైపు ప్రజానీకం ఎదురుచూస్తుంది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి పార్టీ అగ్ర నేతలు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**

ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండగ సందర్భంగా మీరాలం మండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రంజాన్ పండుగ ప్రత్యేక నమాజు దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని తెలిపారు. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ దాటి అనుమతించరు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలి. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు నుంచి ముందుకు వెళ్లనివ్వరు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపునకు పంపుతారు. ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు. పురానా పూల్ నుంచి బహదూర్‌పురా వైపునకు వెళ్లే బస్సులను జియాగూడ వైపునకు మళ్లిస్తారు. మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్‌లో ప్రార్థనలు జరగనున్న సందర్భంగా ఉదయం 8నుంచి 11.30 గంటల వరకు మాసబ్‌ట్యాంక్ ఓవర్ కింద నుంచి వాహనాలను అనుమతించరు.

## ఎన్నికలయ్యాక బిఆర్ఎస్‌తో రేవంత్ మిలాఖత్..

**- బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబోతున్నాయని అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్‌తో చేతులు కలుపుతారంటూ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలిసి సొంత దుకాణం పెట్టుకోవటానికి రేవంత్ రెడీగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్‌కు మల్కాజిగిరి ప్రతిష్టాత్మకం

- బిజెపికి కూడా పట్టుదలగా భావిస్తున్న సీటు
- పలు నియోజకవర్గాల్లో గట్టి పోటీ..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్10:**

మల్కాజిగిరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకంగా మారింది. ఇక్కడి నుంచి ఎంపిగా గెలిచిన రేవంత్ రెడ్డి సిఎం కావడంతో..ఇప్పుడీ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది. అలాగే తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు గెలవడం కూడా సిఎం రేవంత్ రెడ్డికి అసవరం. లేకుంటే కాంగ్రెస్ ప్రతిష్ట మసకబారగలదు. ఈ క్రమంలో అనేక సీట్లను దక్కించుకోవడం కోసం రేవంత్ సొతంంగా వ్యహాలు రచిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ.. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక బరిలో నిలిచిన రేవంత్ మల్కాజిగిర ఇనుంచి విజయం సాధించారు. రాజకీయంగా మరింత ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మల్కాజిగిరిలో ఈసారి అలాంటి సీన్ రిపీట్ కానుందా అనే ఆసక్తి నెలకొంది. రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత కీలక పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలకు 2019 ఎన్నికలు పూర్తిగా కలిసి వచ్చాయని చెప్పవచ్చు. 2018 డిసెంబర్ 7న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. అలాగే, నగరంలోని అంబర్‌పేట అసెంబ్లీ నుంచి ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీచేసి కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే, పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలను అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర నిరాశకు గురిచేసినప్పటికీ.. పార్లమెంట్ ఎన్నికలు వరంగా మారాయి. కొడంగల్‌లో ఓడిన రేవంత్‌రెడ్డి.. 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. గ్రేటర్‌లోని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థిపై 80,392 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. అలాగే, అంబర్‌పేటలో ఓడిపోయిన కిషన్‌రెడ్డి.. సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థిపై 62,114 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కేవలం నాలుగు నెలల్లోనే ఇద్దరు నేతలకు విజయం వరించింది. ఇదిలా ఉండగా, పార్లమెంట్‌లోకి అడుగు పెట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి దశ మారిపోయింది. అప్పట్లో రాష్ట్ర కాంగ్రెస్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు రెండేళ్లలో టీపీసీసీ ప్రెసిడెంట్ పదవి లభించింది. తాజా ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, ఎంపీగా గెలుపొందిన కిషన్‌రెడ్డికి మోదీ ప్రభుత్వంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పదవి లభించింది. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం ఎదురైంది. 119 స్థానాల్లో కేవలం 39 సీట్లను దక్కించుకుని ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది.

## రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ అడుగులు

- కాళేశ్వరం వృధా ప్రాజెక్ట్ అంటూ రైతుల నోట్లో మట్టి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నష్టపోతున్న రైతులు
- నిజామాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి విమర్శలు

**నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-ఏప్రిల్10:**

రైతు సంక్షేమం కోసం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజి రెడ్డి గోవర్దన్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘతన కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. కానీ రైతులను ఆదుకునేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. అందుకే ధర్నాలతో తమ నిరసనను తెలియచేస్తున్నామన్నారు. ధాన్యం పండించిన రైతులను ఆదుకోని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమకార్యక్రమాల వల్ల ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. కానీ ఇప్పుడు పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాళేశ్వరంను వృథా ప్రాజెక్టుగా చూపి పబ్బం గడుపుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రెలు పంపిణీ చేశారన్నారు. అన్ని వర్గల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేసి అమలు చేశారని వివరించారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి వివిధ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించారని అన్నారు. ఇలా చేయడం వల్లనే ధాన్యం దిగుబులు పెరిగాయన్నారు. బిఆర్ఎస్ ఆందోళనలతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. ఇప్పటికే తమ ఆందోళనతలో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టులను నిర్మించడంతో ధాన్యం దిగుబడులు పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతీ వరి గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

## ఘనంగా 54వ ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన బొంగర్ల వినోద్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్, ఏప్రిల్ 10:**



వేములపల్లి మండల కేంద్రంలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మంగళవారం 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకుడు బొంగర్ల వినోద్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు, ముఖ్య పాత్ర పోషించారాన్నరు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మరింత బలంగా పని చేసి 14 పార్లమెంట్ స్థానాలు పైగా గెలవాలి అందుకు ఎన్ఎస్‌యుఐ నాయకత్వం క్రియశిలికంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి, పుట్టల శ్రీను, మైనారిటీ మండల అధ్యక్షుడు ఎస్.కె హాజి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెదపంగా రాము, పగడాల వెంకన్న, పుట్టల సుధాకర్, పల్లె సైదులు, పగడాల శ్రీను, దైద శ్రీకాంత్, బన్నీ, పుట్టల సైదులు, దర్శనపు సైదులు, కృష్ణయ్య, చంద్రయ్య, సులేమాన్, కన్నయ్య లాలమ్మ, రమణ, మల్లమ్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఎంపీ అభ్యర్థిగా మంద జగన్నాథం?

**నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ (నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 10):**



ప్రజల మనిషి యువకుల ఆశాజ్యోతి నిరుపేదల పెన్నిధి బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ మంద జగన్నాథం బీఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు విశ్వాసనీయ సమాచారం కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి బంగాపడి నిరుత్సాహానికి లోను కాకుం డా ప్రజలకు సేవ చేయాలని ఒకే ఒక్క సంకల్పంతో నాగర్ కర్నూల్ పార్లమెంటు నుంచి బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఈపాటికి మందా జగన్నాథం క్యాడర్ బిఆర్ఎస్ కాంగ్రెస్ లో ఉన్న వ్యక్తులు మందా జగన్నాధానికి మద్దతు తెలియజేయడం ఆనందంగా ఉందని మంద అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు మందా జగన్నాథం బి.ఎస్.పి పార్టీలో చేరితే బహుజన సమాజం మళ్లీ బీఎస్పీ పార్టీ వైపు చూసే అవకాశం ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు నాగర్ కర్నూల్ ఎంపీగా గతంలో 3 సార్లు తెలుగుదేశం పార్టీ నుంచి 1 ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన అనుభవం మంద జగన్నాధానికి ఉంది ఈయన పోటీ ద్వారా కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని అంచనా.

## బోనకల్ మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

- వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు ఇరుగు జానేష్


**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఏప్రిల్ 10:**

రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకో నున్న సందర్భంగా బోనకల్ మండలంతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇరుగు జానేష్ బుధవారం నాడు శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నా రు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్ర దాయం ఎంతో గొప్పదని ఇరుగు జానేష్ అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని,ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## చొప్పకట్లపాలెంలో ఘనంగా ఉగాది వార్షికోత్సవ సంబరాలు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 10:**

చొప్పకట్లపాలెంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీలక్ష్మీ సరోజి నీ అమ్మవారి,అమ్మవారి దేవస్థానంలో కొలువుతీరిన గంగమ్మ తల్లి, సుబ్రహ్మణ్య స్వామివారిల 20వ ఉగాది వార్షికోత్సవ సంబరాలు శ్రీ లక్ష్మీ సరోజినీ అమ్మ వారి దేవస్థానం నందు అత్యంత వైభవంగా మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉదయం 10:00 నుండి చొప్పకట్లపాలెం శివాలయం అర్చకులు శర్మ సమక్షంలో శ్రీ లక్ష్మీ సరోజినీ అమ్మవారికి గంగమ్మ తల్లికి , సుబ్రహ్మణ్యస్వామికి పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి శ్రీ లక్ష్మీ సరోజినీ అమ్మ వారి గంగమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలతో అంగరంగ వైభవం అలంకరణతో సన్నాయి సందడితో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో అమ్మవారి పూజారులు దారెల్లి స్వరాజ్యరావు రమణమ్మ , అమ్మవారి భక్తులు దారెల్లి విశాఖ , శ్రీకాంత్, రంజిత్, ఆకాష్, నాగేశ్వరరావు, మాదుగుల రామారావు మరియు వందలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందినారు.




# త్వరలో సలార్-2 షూటింగ్..



ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోపాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. హను రాఘవపూడితో ఓ సినిమా లైనప్‌లో ఉంది.

## పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం..

### టాలీవుడ్ హీరోయిన్ తాప్సీ..

నటి తాప్సీ ఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు. 'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు. అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు. వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకు న్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పుర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది.






## ఓటీటీలోకి వచ్చేస్తున్న భీమా

టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహించగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రం మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఏప్రిల్ 25 నుంచి ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ ఈ సినిమాను నిర్మించగా.. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించాడు. ప్రియాంక భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా అలరించిన ఇందులో వెన్నెల కిషోర్, రఘుబాబు, నాజర్, నరేష్ కీలకపాత్రల్లో నటించారు.

## స్పీడ్ పెంచిన శర్వానంద్



రెండేండ్లుగా సైలెంట్‌గా ఉన్న యువ హీరో శర్వానంద్ సినిమాల వేగం పెంచారు. ఏకంగా నాలుగైదు చిత్రాలు లైన్‌లో పెట్టాడు. తాజాగా అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. చివరగా 2022లో ఒకే ఒక జీవితం సినిమాలో కనిపించిన ఆయన ఇప్పటివరకు మరే సినిమాలోనూ కనిపించలేదు. ఈ చిత్రం తర్వాత పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడైన శర్వా తాజాగా తండ్రిగా ప్రమోషన్ కూడా పొందిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మనమే  అనే చిత్రం షూటింగ్ లో శర్వా బిజీగా ఉండగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాట మంచి వ్యూస్ దక్కించుకుంది. తాజాగా తన జన్మదినం సందర్భంగా , 37 మరో రెండు చిత్రాలను ప్రకటించారు. ఇప్పుడు అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రాన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గతంలో రానాతో ఘాజీ , వరుణ్ తేజ్‌తో అంతరిక్షం , విద్యుత్ జమ్వాల్  అనే బాలీవుడ్ చిత్రం రూపొందించిన యువ దర్శకుడు సంకల్ప్ రెడ్డి  తాజాగా చాలా గ్యాప్ తర్వాత మరో సినిమా రూపొందించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.సంకల్ప్ చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఓకే చెప్పాడని ..ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెకక్కున్నట్లు, ఈ యేడాది చివరలో సెట్స్ పైకి రానునన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.